2

# శ్రీ శేషుదేవులు ప్రేమను రహస్యముగా పంచేవారు

వాత్సల్యమూర్తులైన శ్రీ గురుదేవులు సంఘములోని ఏ వ్యక్తికి సేవ చేస్తున్నా, ఏ వ్యక్తి గురించి ఆలోచిస్తున్నా, ఏ వ్యక్తి కొరకు ఆతృత చెందుచున్నా, ఏవ్యక్తి కొరకు ప్రార్థన చేస్తున్నాగానీ ఆ విషయం ఆ వ్యక్తి దగ్గర బహిర్గత పరచేవారుకాదు. తనలోని వాత్సల్యాన్ని, సేవను, ప్రేమను గుర్తింపచేసుకోకుండా రహస్యముగానే ఉంచేవారు. శ్రీ శేషుబాబుగారి ప్రక్కనున్న వ్యక్తులకు ఆయన ఆ వ్యక్తి కొరకు ఎంతగా ఆతృత చెందుచున్నారో కనిపించేది గానీ ఆ వ్యక్తికి ఏమాత్రము అర్థమయ్యేది కాదు. ఉదాహరణకు శ్రీ శేషుబాబు గారు మేష్టారిని ప్రాణస్నేహితునిగ భావించి బహిఃప్రాణముగా ప్రేమించేవారు. మేష్టారికి సంబందించిన ప్రతి చిన్నవిషయమును పట్టించుకుంటూ మేష్టారి శ్రేయస్సుకై ఆలోచించేవారు, ఆతృత చెందేవారు. మేష్టారు ఏదైనా పని మీద వెళ్ళి రావడం ఆలస్యమైతే చాలా కంగారుపడుతూ ప్రార్ధన చేస్తూ ఉండేవారు. కానీ మేష్టారు రాగానే తాను అసలు ఏమీ పట్టించుకోనట్లుగ మామూలుగా ఉండేవారు. తనలోని ప్రేమ, వాత్సల్యాలను గుర్తింపచేసుకొనుటకు అస్సలు ఇష్టపడేవారు కాదు. శ్రీ శేషుబాబుగారి ప్రక్కన ఉన్న వ్యక్తులకు ఆయన ఎంతగా ప్రేమిస్తున్నారో అర్థమయ్యేది గానీ ఆ విషయం మేష్టారికి తెలిసేది కాదు.

continue...

శ్రీ శేషుబాబు గారు పరముగాను, ఇహముగాను అందరికీ సేవ చేస్తూనేయున్నప్పటికీ, ఎప్పుడూ సేవను బహిర్గతముగా కనిపించనిచ్చే వారు కాదు. కుడిచేయి చేయు సేవ ఎడమచేతికి కూడా తెలియనంత రహస్యముగా చేయు స్వభావమునే కలిగియుండేవారు.

